విలేకరులు కావలెను
ప్రముఖ సూర్య జాతీయ దినపత్రికలో
ఖమ్మం జిల్లాలో
సత్తుపల్లి రూరల్, ఏన్కూరు, తల్లాడ, వేంసూరు, మధిర రూరల్
పనిచేయుటకు అనుభవం కలిగిన విలేకరులు కావలెను
వివరాలకు : జిల్లా బ్యూరో , సెల్ : 91820 39525

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 11, జూన్ 2024




# గ్రీవెన్స్ డే లో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్

2 లో..





ఖమ్మం, (సూర్య బ్యూరో): "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం, గ్రామం నుండి నేలమలిపసుబాబు, తనకు సర్వే నెంబర్ 133/5లో గల 0.20 ఎకరాల భూమిని వేరే వ్యక్తి ఆక్రమించుకున్నారని, న్యాయం చేయగలందులకు కోరగా, మండల తహాశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. వేంసూరు మండలం ఎర్రగుంటపాడు నుండి వాసం లక్ష్మయ్య, తనకు 2 ఎకరాల భూమికి పాస్ పుస్తకం ఉన్నట్లు, అట్టి భూమి సర్వేకు దరఖాస్తు చేసినట్లు, సర్వే చేయించగలందులకు కోరగా, సర్వే అండ్ ల్యాండ్ ఏడి ని తగుచర్యలకై ఆదేశించారు.

# ఖరీఫ్ పంట సాగు పై సమీక్ష



ఖమ్మం, (సూ బ్యూరో):వ్యవసాయ శాఖపై ముఖ్య మంత్రి అధ్యక్షతన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర ఉన్నతాధికారులతో.. రుణమాఫీ, ఖరీఫ్ సాగు పై సమీక్షించడం జరిగింది.

## తీన్మార్ మల్లనను అభినందించిన టి.ఎస్.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి చైర్మన్ మువ్వా

4 లో..



## ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి



4 లో..

## వాంతులు, విరేచనాలతో రెండేళ్ల బాలుడు మృతి

### పాము కాటు పై సందేహాలు

4 లో..



# చెరువుల కబ్జాపై చర్యలేవి

- చెరువులని సర్వే చేసి,హద్దులు నిర్ణయించి,కబ్జా దారులపై చర్యలపై చర్యలు తీసుకోండి
- గ్రీన్ ఫీల్డ్ లో మట్టి కోసం తీసుకున్న చెరువుల సంగతేంటి
- వాడి,వేడిగా నీటిపారుదల,గ్రీన్ ఫీల్డ్ అధికారులతో సమావేశం
- అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించిన ఎం.ఎల్.ఏ
- తక్షణమే నివేధికలు అందించాలని ఆదేశం

2 లో..



# గ్రీవెన్స్ డే లో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



ఎర్రుపాలెం మండలం మామూనూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో తమకు వృత్తి, నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా మత్స్య శాఖ ఏడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. శ్రీరామ్ నగర్, ఖమ్మం కు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావు, తనకు చింతకాని మండలం పాతర్లపాడు లో సర్వే నెం లు 19, 19/ఇ లో 2.04 కుంటల భూమి ఉన్నట్లు, పట్టాదారు కాలంలో, అనుభవదారుని కాలంలో తన తండ్రి పేరుకు బదులుగా ఇతరుల పేర్లు ఉన్నట్లు, ఇట్టి నమోదును సవరించవలసినదిగా కోరగా, తహశీల్దార్ కు తగుచర్య కై ఆదేశించారు. సత్తుపల్లి నుండి పఠాన్ పాష, తనకు పక్షవాతం వచ్చి, కాలు, చేయి పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు, తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలందులకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్య కై ఆదేశించారు. పాల్వంచ నుండి ఎండి. అమీనా బేగం, తన కుమారుడు, తన భర్త ఉద్యోగం తీసుకున్నారని, తనను చూసుకుంటానని చెప్పిననూ, తనను పట్టించుకోవడం లేదని, తన కుమారుని వేతనం నుండి సగం వేతనం ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. శ్రీరాంనగర్ రోడ్ నెం. 9 నుండి బత్తుల వెంకటేశ్వర్లు, ధ%శీ%సలాపురం సర్వే నెం. 55ఈ, 55ఉ, 55ఊ, 55ఋ, 55ౠ, 55లు, 55లూ గల వెంచర్ లకు లే అవుట్ పర్మిషన్ ఉన్నది, లేనిదీ తెలియజేసి, డాక్యుమెంట్లు ఇప్పించగలందులకు కోరగా, డిపిఓ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి, సిహెచ్. వెంకటరమణ, తాను దివ్యా%శీ%గుడినని, ఎంఏ, బిఇడి చదివినట్లు, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ట్ర%శీ%క్ రోడ్, ఖమ్మం నుండి, జూలకంటి రమణమ్మ, తన భర్త స్వాతంత్ర్య సమరయోధుడిగా పెన్షన్ పొందేవారని, వారు చనిపోయాక ఇబ్బందులు వచ్చాయని, ప్రభుత్వ పథకాలు, ఇంటి స్థలం ఇప్పించగలందులకు కోరగా, కలెక్టరేట్ పర్యవేక్షకుని తగుచర్య కై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు సర్వే నెం. 7, 10, 11, 12 నందు గల భూముల పాస్ బుక్ దారులు ఎన్ఓసి మంజూరు కు కోరగా జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ నుండి బి. సత్యనారాయణ, మున్నేరు బ్రిడ్జి నుండి పెద్దతాండ వరకు వీధి దీపాల ఏర్పాటుకు కోరగా, ఖమ్మం రూరల్ మండల అభివృద్ధి అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్లు పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల కబ్జాపై చర్యలేవి

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సత్తుపల్లి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో చెరువుల భూములు కబ్జాకు గురైనట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, చెరువుల కబ్జాపై చర్యలేమి తీసుకున్నారని నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ విజయకుమార్. సోమవారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, గ్రీన్ ఫీల్డ్ అధికారులతో ఎం.ఎల్. ఏ డా.మట్టా రాగమయి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను పలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని చెరువుల భూములు ఆక్రమణ జరుగుతున్నట్లు రైతులు పదే,పదే చెబుతున్న అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని, తక్షణమే చెరువులను సర్వే చేసి, హద్దులు నిర్ణయించి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా మట్టి కోసం చెరువులను తీసుకున్న అధికారులు, భారీ స్థాయిలో గోతులు పెట్టి మట్టిని తొలగించినట్లు రైతులు వాపోతున్నారని, అలా ఎక్కడైనా జరిగినట్లయితే గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతోనే చెరువులను పునరుద్ధరణ చేయించి యధాస్థితికి తీసుకువచ్చి, రైతుల సాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు స్పందించకపోతే పనులు అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో త్వరితగతిన అధికారులు పనులు చేసి రైతులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. పనులు పూర్తయిన అనంతరం నివేదికలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈ. ఈ శ్రీనివాస్ రెడ్డి,డి.ఈ వెంకటేశ్వరరావు, గ్రీన్ ఫీల్డ్ అధికారులు పాల్గొన్నారు.



# దాతృత్వం చాటుకున్న లక్కినేని రమేష్

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 10 : పట్టణంలో మధిర రోడ్డులో గల ఏకలవ్య కాలనీకి చెందిన అజిత్ ఆయుష్ బేగం కుమారుడు నాలుగు నెలల బాబు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని రమేష్ హుటా హుటీన బేగం నివాస గృహానికి వెళ్లి వారికి దహన సంస్కారాలు ఖర్చుల నిమిత్తము రూ,5,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేసి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఏకలవ్య కాలనీ వాసులు లక్కినేని రమేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే మరమ్మతులు చేయాలి



ఎతెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా, డిఇ కి వినతి.వైరా.సూర్యమేజర్ న్యూస్: వైరా మండలం లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు మరియు సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కాలువలు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం, రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు మరియు పంట కాలువలు నీరు ప్రవహించే పరిస్థితి లేదని ప్రతి సంవత్సరం రైతులు తమ పంటను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది అన్నారు, వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిండిన తర్వాత కాలువలు మరమ్మతు చేసేదాన్ని కంటే వర్షాలు కురవక ముందు ప్రధాన కాలువలు లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలు తొలిగించటము ఈజీ గా ఉంటుంది అని అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకం అమలు రద్దు కావడంతో పంట కాలువలు ఉపాధి హామీ పథకంలో భాగంగా బాగు చేసే అవకాశం లేకుండా పోయింది అని అవసరమైన మేరకు నిధులు కేటాయింపు చేసి సాగర్ ఆయకట్టు, వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే బాగు చేయాలి అని డిమాండ్ చేశారు, డిఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ పై అధికారులు తో మాట్లాడి కాలువలు సత్వరమే బాగు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు బెజవాడ వీరభద్రం, మాడపాటి మల్లిఖార్జున్, పల్లె బోయిన కృష్ణ,బాజ్జోజ్ రమణ, పారుపల్లి శ్రీనాథ్,సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, పాసంగులపాటి చలపతిరావు రైతులు పాల్గొన్నారు.

# చెరుకూరి రామోజీరావుకి ఘనమైన నివాళులర్పించిన విశ్రాంత ఉద్యోగులు

వైరా.సూర్యరూరల్ న్యూస్:-వైరా మండల పెన్షనర్ల సంఘ భవన్ నందు.పైడిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో కీ.శే. శ్రీ రామోజీరావు మృతికి సంతాపం తెలియజేయజేస్తూ వారికి ఘనమైన నివాళి సమర్పించడం జరిగింది. పత్రికా రంగానికి వారు చేసిన సేవగురించి,ఈటీవి. చిత్ర పరిశ్రమ , ఫిల్మ్ సిటీమార్గదర్శి మొదలగు సంస్థల ద్వారా ఎంతోమందికి ఉపాది కల్పించారని ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భాలలో ఎంతోమందికి పునరావాస కార్యక్రమాల్లో ప్రముఖ పాత్ర పోషించారని, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సమావేశంలో పాల్గొన్న వైరా మండల రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు తమ సందేశంలోవివరించారు.ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగసంఘనాయకులు. టీవి కృష్ణయ్య సూరి. యం. వాసుదాసు.శే ఽ.జగన్నాథరావు. యన్.పెంటయ్య.జీ.సుబ్బయ్య చల్లాకృష్ణారావు. కే.నరసింహారావు భోగేశ్వరరావు యస్.పిచ్చిరెడ్డి.యస్ యస్ చారి.సిహెచ్. కృష్ణారావు.బి.వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.



# కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్.కే ముస్తఫా ఎన్నిక



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):ఖమ్మం జిల్లా కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులుగా ఎస్.కే ముస్తాఫా ను ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎస్కే ముస్తఫా మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి పాలకుర్తి కృష్ణ , డ్రైవింగ్ స్కూల్ యజమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను మనమందరం ఒక్క యూనిట్ గా ఉండి ఖమ్మం జిల్లా ప్రజలకు మంచి డ్రైవింగ్ శిక్షణ ఇవ్వాలని డ్రైవింగ్ స్కూల్ పర్మిషన్ లేని కార్లలో డ్రైవింగ్ నేర్చుకోవద్దని ఫీజు తక్కువ అని వారి వద్ద నేర్చుకుంటే ఏమైనా ప్రమాదాలు జరిగితే ఇబ్బంది అవుతుంది కాబట్టి డ్రైవింగ్ స్కూల్ పర్మిషన్ ఉన్న వాటిలో డ్రైవింగ్ నేర్చుకోవాలని ఖమ్మం జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు .మేము అంతా ఐక్య.మత్యంగా వున్నామని, ఒకటే ఓకే ఫీజు ఒకటే కోర్సు అందరం ఒకే పద్ధతిలో డ్రైవింగ్ నేర్పించాలని, నెల రోజుల కోర్సుని కస్టమర్లకు సీనియర్ డ్రైవర్లతో మంచి నైపుణ్య శిక్షణ ఇచ్చి మంచి పేరు తెచ్చుకుందామని ఇందుకు అందరూ సహకరించాలని కోరారు .ఇప్పుడున్న మార్కెట్ ధరల ప్రకారం కొత్తగా ఇప్పటి నుంచి నెల రోజుల కోర్సుని చిన్న కార్లు 5,000 రూపాయలు పెద్ద కార్లు 6,000 రూపాయలు డ్రైవర్ బేట 500 రూపాయలు ఖమ్మం జిల్లా ప్రజలందరూ మాకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటి నుండి ఒకే డ్రైవింగ్ ఒకే కోర్సు ఒకే ఫీజు మా నినాదంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా ఎస్కే ముస్తాఫా జిల్లా ఉపాధ్యక్షులు ఎం. కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా వై. మధు జిల్లా కార్యదర్శిగా ఎండి జాకీరుద్దీన్ జిల్లా కోశాధికారిగా స్వామి గౌరవ సలహాదారుడుగా పిండిప్రోలు రామమూర్తి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ సీతారాములు చరణ్ రెడ్డి వేద రాజు బాబా రవి తదితరులు పాల్గొన్నారు

# గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం



వైరా.సూర్యమేజర్ న్యూస్: వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు అన్నదానం చేయడం తమ పూర్వీకులకు చేసినట్లుగా భావించాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు వృద్ధుల మధ్య డాక్టర్ మోదుగు బాలు పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధులకు రుచికరమైన ప్రత్యేకంగా తయారు చేయించిన వంటకాలతో అన్నదానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడినారు. ప్రతి ఒక్కరూ తమ



పుట్టినరోజు లేదా పెళ్లిరోజు ఏదైనా ఇతర విశేషమైన రోజుల్లో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు బాధ్యులు రంగా సత్యనారాయణ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోదుగు బాలు, రంగా వాసవి, సౌమ్య స్వామి దాస్, వెంకట్రావమ్మ, సుజాత, ప్రణవి, ప్రైసి, రవి, నరేష్ ,భద్రం, వంశీ, ఉపేందర్, ఆశ్రమ నిర్వాహకులు విజయ వృద్ధులు తదితరులు పాల్గొని పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసినారు.

# యేసు కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 10 :
మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సోంబత్తిని యేసు ఇటీవల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాస గృహంలో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. అందులో భాగంగా విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు దంపతులు సోమవారం వారి గృహానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం యేసు చిత్ర పటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యేసు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## – కేక్ కట్ చేసి సంబురాలు చేసిన మట్టా,వల్లభనేని

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



హిందూపురం శాసన సభ్యుడు, తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలోని రింగ్ సెంటర్ వద్ద సత్తుపల్లి నందమూరి యువసేన సభ్యులు మట్టా ప్రసాద్,వల్లభనేని పవన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి,బాణసంచా పేల్చి,మిఠాయిలు పంచి సంబురాలను అంభరాన్నంటించారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, వేములపల్లి మదు,గాదే సురేష్,పర్వతనేని వేణు,బాస్కర్, గొర్రెపాటి రమేష్,కొల్లి శ్రీను, నాని,బాబు,కోట సత్యనారాయణ,మిద్దే శ్రీను,నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు పై వైరా శివాలయంలో ప్రత్యేక పూజలు

**మల్లన్న గెలుపు ప్రజల గెలుపు**

**తీన్మార్ మల్లన్న ప్రియ శిష్యుడు కాకాటి వినోద్ కుమార్**



వైరా.సూర్యమేజర్ న్యూస్: ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖమ్మం నల్గొండ వరంగల్ తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న శివాలయం వద్ద తీన్మార్ మల్లన్న పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించిన తీన్మార్ మల్లన్న ప్రియ శిష్యుడు కాకాటి వినోద్ కుమార్. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుగా ప్రజల కోసం పోరాడిన వ్యక్తి కుటుంబ పాలనను అంతం కొరకు జైలుకు వెళ్లిన వ్యక్తి నిత్యం నిరుద్యోగుల సమస్యలపై గలమెత్తిన తీన్మార్ మల్లన్న కి ప్రజలు ఎమ్మెల్సీగా పట్టం కట్టారని వారి పేర్కొన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమస్యలపై చట్టసభలో గలమెత్తి ప్రజల సమస్యలు నెరవేర్చటం తీన్మార్ మల్లన్న కె సాధ్యమని వారు పేర్కొన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**–సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్**



వైరా.సూర్యమేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ వైరా పట్టణ సభ్యులకు జూన్ 11,12 తేదీలలో స్థానిక పార్టీ కార్యాలయం బోడెపూడి వెంకటేశ్వరరావు భవనంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కోరారు. ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, చలమల విఠల్, బోడపట్ల రవీందర్ క్లాసులు బోధిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. కావున పార్టీ సభ్యులందరూ సకాలంలో రాజకీయ శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు.

ధారా పృధ్వీని అభినందించిన పే బ్యాక్ టు సొసైటీ సభ్యులు

# ఆల్ ఇండియా నీట్ పరీక్షల్లో ర్యాంక్ సాధించిన దారా బాలరాజు కుమారుడు దారా పృద్వితేజ

మధిర, సూర్య మేజర్ న్యూస్: నీట్ పరీక్ష లో మధిర మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు కుమారుడు దారా పృద్వితేజ ఆల్ ఇండియా నీట్ పరీక్షలో 560. మార్కులు సాధించి జాతీయస్థాయిలో 6019 ర్యాంకు సాధించిన సందర్భంగా "పే బ్యాక్ టు సొసైటీ"-ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, సర్కిల్ ఇనస్పెక్టర్ కె. పోశెట్టి, తహసీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్, రిషి గ్లోబల్ ఇన్స్టిట్యూట్ కరస్పండెంట్ వరికూటి మోహన్ తదితరులు "పృద్వి తేజ" ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబిబిఎస్ లో బాగా కష్టపడి చదివి ఉన్నతమైన మార్కులు సాధించి మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ భవిషత్తు లో డాక్టర్ గా సామాజిక సేవలో ముందుకు పోవాలన్నారు.



# ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా..

## ప్రభుత్వ మారిన బాధలు తీరలేదు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి జూన్ 10) సింగరేణి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై సోమవారం కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీఓ కు వినతిపత్రం అంద చేశారు. జిపి కార్మికుల ఆందోళనలను ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం మారిన పంచాయతీ కార్మికుల బాధలు తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 8 నెలలుగా జీపీ కార్మికుల వేతనాలు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వివక్షతకు గురైన జిపి కార్మికులు కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా బాధలు తీరుతాయని ఆశిస్తే సమస్యలు తీర్చకపోవటంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై దశల వారి ఆందోళన భాగంగా వినతిపత్రం ఇస్తున్నామని సమస్యలు పరిష్కారం కాకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని జిపి కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు హుస్సేన్, కొమరయ్య శంకర్, పాలిక తిరపయ్య, వెంకటేష్, సుక్య, వజ్జా భాస్కర్, చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 12న వైరాలో రింగ్ రోడ్డు సెంటర్లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయండి.



వైరా.సూర్యరూరల్ న్యూస్: జూన్ 12న వైరాలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయాలని సోమవారం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యమకారుల సంఘం నాయకులు కే అర్జున్ రావు మాట్లాడుతూ 1969 నుంచి 2014 వరకు జరిగిన తొలి మలిదశ ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమాలలో వేలాదిమంది అమరులైనారు. నెత్తిటి బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ కల సా కారమైనది. దురదృష్టవశాత్తు సొంతబిడ్డల స్వార్థపూరిత పాలనతో మళ్ళీ దోపిడీకి గురైనది. బలి చేశారుఅవమానపరిచారు. తెలంగాణ మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణను ఏడు లక్షల కోట్ల అప్పుల పాలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి ఉద్యమకారులను గౌరవించడానికి తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందరికీ సమానంగా అందించాలని ఆకాంక్షిస్తూ జూన్ 12న వైరాలో రింగ్ రోడ్డు సెంటర్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర ప్రసాదు ఎల్లదండి బాబు, ఎర్రమల కోటిరెడ్డి, పోటు మధు, పెద్దప్రోలు లక్ష్మయ్య, పూర్ణకంటి రామారావు, ఎదునూరి సీతారాములు, మోదుగు రాజు,కన్నెగంటి నాగేశ్వరావుతదితరులు పాల్గొన్నారు.

## వాంతులు, విరేచనాలతో రెండేళ్ల బాలుడు మృతి

### పాము కాటు పై సందేహాలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): బుడిబుడి నడకలతో, బోసి నవ్వులతో, చిట్టి పొట్టి మాటలతో కుటుంబ సభ్యుల మధ్య ఆనందాన్ని నింపే పసి హృదయంపై దేవుడు మాత్రం కరుణ చూపలేదు. కుటుంబ సభ్యుల మధ్య సందడి నింపే ఆ పసివాడికి అంతలోనే నిండా నూరేళ్లు నిండి పోవడం బోనకల్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన జమలయ్య, లావణ్య దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు భరత్(2)కు వాంతులు, విరేచనాలు కావటంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. గ్రామంలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో చిన్నారి మృతి చెందాడు. మృతి చెందడానికి పాము కాటు కారణం కావచ్చునని వైద్యులు చెప్పినట్లు తెలిసింది. బాలుడి మృతితో బంధువులు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటన అందరి మనస్సులను కలచి వేసింది.

# పూనాటి వెంకటేశ్వరరావు "దశదిన" కార్యక్రమానికి హాజరైనివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే



వైరా.సూర్యమేజర్ న్యూస్: కేజీ సిరిపురం లో శ్రీ,,శే,,పునాటి వేంకటేశ్వరరావు" దశ దిన" కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకుతమ ప్రగాఢ సానుభూతి తెలిపిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, మచ్చా వేంకటేశ్వరరావు(బుజ్జి), పల్లపు కొండలు, మట్టురి నాగేశ్వరరావు, మొరాంపూడి బాబు, కురాకుల ప్రసాద్, ముదుముంతల గంగారాజు, శ్రీరామనేని భాస్కర్, మొరంపూడి మధు, గద్దె మల్లికార్జున,ధరవత్ శంకర్, నారపోగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ సంస్థల కొరకు స్థల పరిశీలన చేస్తున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్



వైరాసూర్యమేజర్ న్యూస్:ఃవైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు గాను అభివృద్ధి కార్యక్రమాలకు స్థల సేకరణ కొరకు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది తద్వారా వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, పారామెడికల్, డిగ్రీ కాలేజ్, ఇంటర్నేషనల్ స్కూల్స్, నిర్మాణం కొరకు భూసేకరణ చేస్తున్నాంత ద్వారా వైరా నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయి కాబట్టి త్వరితగతనం వీటి పనులను ప్రారంభిస్తామని పూర్తిగా నిర్మాణం అయిపోయాక ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట్ నర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పాటేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, సూర్యదేవర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



ఖమ్మం, (సూర్య బ్యూరో): ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ల పెండింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. తహశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్ కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

# తీన్మార్ మల్లనను అభినందించిన టి.ఎస్.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి చైర్మన్ మువ్వా

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం,నల్గొండ ,వరంగల్ పట్టభద్రుల ఉపేన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను టి.ఎస్.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి చైర్మెన్ మువ్వా విజయబాబు సోమవారం హైద్రాబాద్ లోని పార్టీ కార్యాలయంలో కలిసి అభినందించారు. మువ్వా వెంట రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రఘునాద్ యాదవ్ ఉన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పిద్దాం

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన మండల ప్రాథమిక పాఠశాల (బాలికల) ప్రధానోపాధ్యాయులు ఎర్రమల కోటారెడ్డి



మధిర,సూర్య మేజర్ న్యూస్: బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మండల ప్రాథమిక బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రమల కోటారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు పుస్తకాలు, యూనిఫాంలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు, అంగన్వాడీ సెంటర్లలో అంగన్వాడి బడికి పోయే 0-5 వయసుగల పిల్లలకు పౌష్టికాహారంతో పాటు విద్యను అందిస్తున్నారని వెల్లడించారు. పాఠశాలల్లో ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తో పాటు బీసీ బాలుర హాస్టల్ వార్డెన్, అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

# ట్రైన్ కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలింపు**

**- వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు 8712658589, 8712658607**



మధిర, సూర్య మేజర్ న్యూస్:ఖమ్మ జిల్లా మధిర, మోటమర్రి రైల్వే స్టేషన్ ల మధ్యన కిమీ నెం 526/2-4 దిగువ మెయిన్ లైన్ రైలు పట్టాలపై గుర్తుతెలియని రైలు బండిలో నుండి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తు తెలియని వ్యక్తి( 32 )మృతి చెందినాడు. మృతుడి వద్ద ఎటువంటి గుర్తింపు కార్డులు, ఆధారాలు లభించలేదని, వ్యక్తి శవాన్ని గుర్తించుట కొరకు ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరచడమైనదని రైల్వే పోలీసులు తెలిపారు. కేసుని మధిర జి.అర్.పి అవుట్ పోస్ట్ ఇన్చార్జి ఎస్.వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. పై ఫోటో గల వ్యక్తిని గుర్తించిన ఎడల ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు 8712658589, 8712658607

# గిరిజన సంక్షేమ శాఖ లో బదిలీలు పదోన్నతులపై సెక్రటరీ హామీ- యూటీఎఫ్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్10)గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై ఆ శాఖ సెక్రెటరీ శరత్ డైరెక్టర్ నరసింహా రెడ్డి హామీ ఇచ్చినట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు తెలిపారు గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలపై సోమవారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో కమిషనర్ కార్యాలయంలో ఉన్నతాధికారులను కలిసి చర్చించిన విషయాలను విలేకరుల కు ఆయన వివరించారు. సమస్యలపై కార్యదర్శి, శరత్, డైరెక్టర్ నర్సింహారెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. బదిలీలు, పదోన్నతుల పైలు ముఖ్యమంత్రి వద్ద ఉందని దానిని రెండు రోజులలో తెప్పించుకొని షెడ్యూల్ విడుదల చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్న బదిలీలు పదోన్నతులు షెడ్యూలు బదలీలు పదోన్నతుల షెడ్యూల్ తప్పకుండా విడుదల చేయాలని లేకుంటే సెక్రటేరియేట్ లో కూర్చుంటానని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అధికారులకు అల్టిమేటమ్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు,వరంగల్, ఆదిలాబాద్, జిల్లాల బాధ్యులు మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొనడం జరిగిందని నాగేశ్వరరావు తెలిపారు.



# ఈనెల 16, 17 తేదీలలో ఉచిత సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ (ఎస్ టిఏపి) ఆధ్వర్యంలో రెండు రోజుల ఉచిత సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని 'స్టెప్' నిర్వాహకులు కోరారు. సోమవారం స్థానిక ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన స్టెప్ జిల్లా కార్య నిర్వహణ కమిటీ సమావేశంలో విషయాలను వెల్లడించారు. ఈనెల 16,17 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉచిత శిక్షణతో పాటు, భోజన వసతి, మెటీరియల్, సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు వెల్లడించారు. సామాన్యున్ని శక్తివంతంగా మార్చడం ఎలా? అనే కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహతో కూడిన, శక్తివంతమైన నాయకులను తయారు చేయడమే లక్ష్యంగా రెండు రోజులు పాటు ఒక రూపాయి కూడా ఆశించకుండా, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణను అందజేస్తున్నామన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరుగాంచిన సైకాలజిస్ట్, డా. ప్రత్యూష సుబ్బారావు, సంస్థ ప్రిన్సిపాల్ డా. బత్తుల కృష్ణయ్య లు నేతృత్వం వహించే సామాజిక ఉద్యమ సంస్థ అయిన 'స్టెప్' ఆధ్వర్యంలో తరగతులు గుంటూరులో జరుగుతాయని తెలిపారు. తరగతులకు హాజరు కావాలనుకునేవారు పూర్తి సమాచారం కోసం 9963188715, 9550479388 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్టెప్ భద్రాద్రి జిల్లా కో-ఆర్డినేటర్ జి. సుగుణా రావు, సభ్యులు ఎం.డి. ముస్తఫా, బంగారి శంకర్, మొక్కల రాజశేఖర్, గడ్డం రాజశేఖర్, సురేష్ నాయక్ లు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఏకరూప దుస్తులు పంపిణీ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఏకరూప దుస్తులను సిద్ధం చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరరావుకు సోమవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో 308 ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి యు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఏకరూప దుస్తులను మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు అందించడం జరిగిందని, పాఠశాలలు పునర్ ప్రారంభం నుంచి విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్‌లను పంపిణీ చేసే విధంగా ఉపాధ్యాయుల కార్యాచరణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్ కుమార్, ఈరు, బిక్కులాల్, గంగాధర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యహక్కు చట్టంను పటిష్ఠంగా అమలు చేయాలి

-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



పాల్వంచ రూరల్,సూర్య (మేజర్వి న్యూస్) - విద్య హక్కు చట్టం-2009 ను పటిష్ఠంగా అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే చర్యలకు గత పాలకులు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మార్పు కోసం అధికారంలోకి వచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలనే నిభందన ఉన్నపటికీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతీ గ్రామంలో పర్యటించి విద్యాహక్కు చట్టం కమిటీలు వేసి భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయల భాస్కర్, నాగేంద్ర బాబు, సాయి, నర కట్ల దుర్గాప్రసాద్, సిద్దుల సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడి సెంటర్ ను సందర్శించిన కౌన్సిలర్ జమలయ్య

కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్‌న్యూస్) - మున్సిపాలిటీపరిధిలోని ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ రామవరం సెక్టార్ పరిధిలో పంజాబీ గడ్డి ఎనిమిదో వార్డులో 9వ నెంబర్ అంగనవాడి సెంటర్‌ను వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య సోమవారం సందర్శించారు. ఈ క్రమంలో రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం వ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున మూడు నెలల తర్వాత అంగనవాడి సెంటర్ సందర్శించినట్లు తెలిపారు. స్కూలుకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు సెంటర్లోనే కోడిగుడ్లు తినే విధంగా చూడాలని అంగనవాడి టీచర్ భాగ్యకు సూచించారు. అదేవిధంగా ప్రతి నెల పిల్లల కొలతలు, బరువు సక్రమంగా నిర్వహించాలన్నారు. బాలామృతం స్కూలుకు వచ్చే 18 మంది పిల్లలకి ఒకరికి 16 గుడ్లు చొప్పున అదే విధంగా గర్భిణీలు ఆరుగుర కు పోషకాహారాన్ని కొరకు 27 గుడ్లు, బాలింతలకు 25 కోడిగుడ్లు ఫ్రీ స్కూలుకు వచ్చే పిల్లలకి మూడు నుండి ఆరు సంవత్సరాలు గల వారు 8 మందికి పోషకాహారం అందిస్తున్నామని అంగనవాడి టీచర్ భాగ్య వివరించారు.



## ప్రభుత్వ పథకాలకు దూరంలో వలస గిరిజనులు

- చీకటిలో మగ్గుతున్న గిరిజనులు ఆదుకోవాలి



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- అభివృద్ధికి దూరంగా చీకటిలో మగ్గుతున్న వలస గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆలిండియా గిరిజన ఫోరం నాయకురాలు జార?ండ్ కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వాసవికిరో డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి చంద్రుగొండ మండలం పరిధిలోని బెండలపాడు సమీప అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గిరిజనులతో మాట్లాడారు. వలస గిరిజనులకు కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని. అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు మంచినీళ్లు, విద్యుత్ సౌకర్యం, అలాగే చిన్న పిల్లలు చదువుకునేందుకు పాఠశాల కూడా లేదని. వైద్య సదుపాయాలు కనీసం గ్రామానికి వెళ్లడానికి రహదారి కూడా లేక దయనీయ స్థితిలో వలస గిరిజనులు బతుకుతున్నారన్నారు. వారి వద్ద నుంచి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికనందిస్తామన్నారు. అలాగే 2021లో జరిగిన రేంజర్ హత్యను సాకుగా చూపించి పోడు భూముల లాక్కనే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికే హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదీ శిక్ష పడిందని గుర్తు చేశారు. వలస గిరిజనులను ఆదుకునేందుకు ఆదివాసీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆలిండియా ట్రైబల్ ఫోరం, అండగా నిలవాలన్నారు. ఆమెతోపాటు అఖిల భారత రైతు కూలీ సంఘం జాతియ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రెటరీ సభ్యులు ఆవునూరి మధు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయక కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ నాయకులు ఉమర్, వరికూటి వెంకట్రావు, కల్వకుండల వెంకట్రావు, ఇఫ్ట్ జిల్లా అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు గ్రామస్తులు రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి నల్లా సర్వే ప్రారంభం - ఎంపీడీఓ





చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) - మండ్లపరిధిలో ఇంటింటి నల్లా సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించినట్లు ఎంపీడీవో వాసిరెడ్డి అశోక్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోనీ బాబు క్యాంప్, ఎన్ కె నగర్ చుంచుపల్లి తండా, నందా తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్నటువంటి ఇంటింటి నల్లా సర్వే కార్యక్రమం జరుగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం , జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారం మండలంలో ఇంటింటి నల్లా సర్వే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ సర్వే కార్యక్రమం సోమవారం నుండి శనివారం వరకు జరుగునని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్లు, గ్రామపంచాయతీ ఇతర లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో లాగిన్లు అన్ని తీసుకొని ప్రతి ఎనమరేటర్ 400 ఇండ్ల చొప్పున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గుంటి సత్యనారాయణ, సంబంధిత గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, గుమస్తాలు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుంజా వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు...

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల పరిధిలోని తాళ్ళమడ గ్రామంలో సోమవారం జరిగిన కుంజా గంగరాజు కుమార్తె వివాహ వేడుకలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలను బహుకరించి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# మహిళా చట్టాలను విస్మరిస్తున్న పాలకులు



**– మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్య**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – మహిళా చట్టాలను పాలకులు విస్మరిస్తున్నారని నిత్యం మహిళలపై వేధింపులు దాడులకు పాలకులదే బాధ్యత అని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య అన్నారు. మహిళలకు జిల్లా శిక్షణ తరగతులను ఇల్లందులో సోమవారం సుషేనా నగర్ లో నిర్వహించారు. ఈ క్లాసులకు ముందుగా సంఘం జెండాను జిల్లా గౌరవాధ్యక్షురాలు నోముల కళావతి ఎగరవేశారు. ఈ క్లాసులకు గౌరవ అధ్యక్షులుగా శాంతి, ఉపాధ్యక్షులు పెద్దగాని ఆదిలక్ష్మి కల్తీ రాములమ్మ వ్యవహరించారు. ఈ ముగింపు సభలో ప్రముఖ హేతువాద సంఘ నాయకులు జీడి సారయ్య మహిళల్లో మూఢనమ్మకాలపై ప్రసంగించారు. దేశవ్యాప్తంగా హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలన్నారు. ఈ క్లాసులను ప్రారంభిస్తూ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కవిత ప్రసంగించారు. మహిళా ఉద్యమాలు, సమస్యలపై ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.సంధ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు అత్యాచారాలు,వేధింపులు పెరిగిపోయాయని రేపిస్టులు హంతకులను పాలకులు రక్షిస్తున్నారన్నారు. పార్టీ పుస్తకాల్లో ప్రసార సాధనాల్లో హిందుత్వ ఫాసిస్టు భావజాలాన్ని మహిళలకు ఎక్కిస్తున్నారని వంటింటి కుందేలుగా మహిళలను మార్చే విధంగా పాలకుల విధానాలు ఉన్నాయని వారు విమర్శించారు. విద్యా,ఉద్యోగ రంగాల్లో,ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించకుండా స్త్రీలను హిందుత్వ బ్రాహ్మణీయ భావజాలాన్ని బుర్రలోకి ఎక్కించి కర్మగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. సమ్మక్క, సారక్క, చింతా లక్ష్మీ, రాయల జ్యోతి,స్నేహలత తదితర ఎందరో మహిళలు పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా భూస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా



సామ్రాజ్యవాద విశ్వసంస్కృతికి వ్యతిరేకంగా సమానత్వం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు.స్త్రీ పురుష సమానత్వం కోసం భూస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న మహిళా వివక్షత,అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. కళావతి ఎగురవేశారు. అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రెళ్ళ నాగలక్ష్మి, సంధ్య, సున్నం భూలక్ష్మి, కొడెం రాధ, భూక్య చిన్ని, పద్మ, మేఘన, సూర్యకాంత తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో అంగన్ వాడి బడిబాట కార్యక్రమం



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్న్యూస్) – మున్సిపాలిటీపరిధిలోని 23వ వార్డు కూలీ లైన్లో అంగన్ వాడి బడిబాట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి , ఏసిడిపిఓ అరుణ కుమారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగనవాడి సెంటర్స్‌లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి సెంటర్స్‌లో చిన్నారుల ఎదుగుదలకు మంచి పౌష్టికాహారం, బాలామృతం, పాలు ,గుడ్లు బిస్కెట్స్ ఇవ్వడం జరుగుతుందని, ఆట పాటలతో పిల్లలను కంటికి రెప్పలా కన్న తల్లుల వలె అంగన్వాడీ టీచర్స్ ఆయాలు చూసుకోవటం జరుగుతుందన్నారు. అంగన్వాడి టీచర్స్, ఆయాలు అంగన్వాడి సెంటర్స్ ను జాగ్రత్తగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు తల్లులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫ్రీడింగ్ పౌష్టికాహారం అందించాలని, డ్యూటీని బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. అంగనవాడి సెంటర్స్‌లో పిల్లలకు, తల్లులకు, గర్భిణి స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు జరిగిన టీచర్స్, ఆయాల మీద తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద, టీచర్స్ గోగిరాధ రజిని, ఆయాలు తులసి, అనసూర్య, వార్డు పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టుల దుశ్చర్యలు

**–ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజలు**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్న్యూస్) – తెలంగాణ–చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతా బలగాలను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని ఆదీవాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీ ట్రాప్స్‌ను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. చర్ల మండలంలోని పూసుగుప్ప అటవీ ప్రాంతం, తెలంగాణ–చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల ప్రాంతాలలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం స్పెషల్ పార్టీ,చతీస్ఘడ్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఏరియా డామినేషన్ ఆపరేషన్లో పోలీసులను హతమార్చడమే లక్ష్యంగా చేసుకొని నిషేధిత సిపిఐ మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీలు, వారికి సంభందించిన జంతువులు సంచరించే ప్రదేశాలలో అమర్చిన 70 బూబీ ట్రాప్స్ ను గుర్తించారు. మావోయిస్టులు గుంతలు త్రవ్వి ఏర్పాటు చేసిన 70 బూబీ ట్రాప్స్ నుంచి 4396 పదునైన ఇనుప కడ్డీలను తొలగించి వాటిని స్వాదీనం చేసుకున్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీలకు మంచి చేస్తున్నామని చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లిలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ–ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదీవాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆదివాసీలు,జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడిస్, బూబీ ట్రాప్స్ వలన ఇప్పటికే చాలామంది ప్రాణాలను కోల్పోవడం ,తీవ్రంగా గాయాలపాలవ్వడం జరుగుతుందన్నారు. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం ఏరియాలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన యేసు అనే వ్యక్తి మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మరణించడం కూడా జరిగిందని తెలిపారు. ఆదివాసిల కోసమే మా పోరాటం అంటూ





నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు వ్యవసాయ రీత్యా, అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలని అన్నారు. తెలంగాణ–ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేసారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి లో దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్) – ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారా నికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, డిఆర్‌డిఓ విద్యాచందన, జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.



# మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలి

**-రాగి జావాకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి**
**-మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**






కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్‌న్యూస్) - మధ్యాహ్నం భోజన కార్మికులకు 4 నెలల పెండింగ్ లో ఉన్న వేతనాలు బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి పద్మ, ఎస్ డి.సుల్తానా పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం జి.పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాగి జావాకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు.కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాదని ఎంతో ఆశతో ఆకాంక్షలతో ఉన్నటువంటి కార్మికులకు నెలల తరబడి బిల్లులు జీతాలు పెండింగ్ పెడుతూ నిరాశే చూపెడుతున్నారన్నారు. జూన్ 12 నుండి స్కూల్ ప్రారంభం అవుతున్నాయని, ఇప్పటికే 4నెలలుగా బిల్లులు,జీతాలు మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నెలల తరబడి బిల్లులు జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం మెనూ ప్రకారం పెట్టండి అని బెదిరింపులకు గురి చేయటం సరికాదన్నారు. నిత్యవసర వస్తువుల, కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఎలా మెనూ ప్రకారం పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకొని మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు జీతాలు తక్షణమే విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు జీతాలు పెంచాలని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన కనీస వేతన రూ 26వేలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కాటన్ బట్టలు యూనిఫామ్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కేసత్య, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి లు వెంకట నరసమ్మ, రాణి, కోశాధికారి రామలక్ష్మి, నజ్మా, సావిత్రి, క్రాంతి, సుస్మిత, అరుణ, రమాదేవి, ఈశ్వరమ్మ, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి దశ ఉద్యమకారులను సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ తొలి దశ ఉద్యమకారులను రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక ఉర్దూఘర్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖురేషి మాట్లాడుతూ కొత్తగూడెం 1969 లో తెలంగాణ ఉద్యమానికి బీజం వేసి ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడిపిన ఆనాటి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఉద్యమకారుల కోసం ప్రభుత్వం చాలా చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యమకారులకు నెలకు రూ 5 వేలు పెన్షన్, ఆరోగ్యశ్రీ కార్డు, ఆర్టీసీ బస్సు పాస్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఉద్యమకారులు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కారిక్రమంలో ఉదమకారుల సంగమ్ అధ్యక్షులు శ్రావణ బోయిన నర్సయ్య సెక్రటరీ వాలీబాబా అడ్వకేట్ రజాక్, పాషా, ఉర్దూ ఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, ట్రీసురేర్ జావీడ్ సతీహె, సైద్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో బడిబాట కార్యక్రమం



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)- స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ, 13వ వార్డు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం హేమలత ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతులు చదివే విద్యార్థుల కోసం డోర్ టు డు సర్వే చేసి బడి ఈడు పిల్లలు లిస్ట్ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, అంగన్వాడి టీచర్లు విజయకుమారి, మల్లికాంబ, నాగమణి, వెంకటలక్ష్మి, మణిమాల, వార్డ్ పిల్లలు,పెద్దలు పాల్గొన్నారు.ద

## గోదావరిలో గల్లంతై పేట వాసుల మృతి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)- గోదావరిలో గల్లంతై అశ్వారావుపేట పట్టణ వాసులు మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్‌కు చెందిన 15 మంది ఎపిలోకి కట్కూరు శివాలయంకు దర్శనానికి వెళ్ళారు. దర్శనం అనంతరం గోదావరి నదిలోకి స్నానానికి వెళ్ళగా అల్లంశెట్టి నాగమణి(44), అల్లంశెట్టి శ్రీనివాసరావు(23)లు నదిలో గల్లంతయ్యారు.దీంతో తోటివారు కేకలు వేయగా గజ ఈతగాళ్ళ సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం ఇరువురి మృతదేహాలను గజ ఈతగాళ్ళు ఒడ్డుకు చేర్చారు. దీంతో కుటుంభీకులు బోరును విలపించారు. నాగమణి అశ్వారావుపేటలో బత్తాయిజ్యూస్ నడుపుతూ జీవనం సాగిస్తుండగా, శ్రీనివవాసరావు కిరాణా దుకాణంలో పనిచేస్తున్నాడు. వీరి ఇరువురి మృతితో పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి.





## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**-యాజమాన్యం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**
**-ఏఐటియూసి రీజయన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**

కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్‌న్యూస్) - సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కనీస వేతనాల జీవో నెంబర్ 22 ప్రకారం అమలకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఏఐటియుసి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.సోమవారం ఇల్లందు బంగ్లోస్ కొత్తగూడెం కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీస వేతనాల జీవోను తీసుకురాలేదని, గత ప్రభుత్వం కంటే మెరుగుగా పరిపాలన ఉంటుందని ఆశించిన కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదని అన్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు, కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని, అమలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనియెడల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, రాము, విష్ణు, రమేష్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో పలువురు అధికారులకు పదోన్నతులు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి సంస్థలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ సింగరేణి యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎజీఎంగా పని చేస్తున్న పిల్లి సామేలు సుధాకర్‌కు జనరల్ మేనేజరు (పర్సనల్ అండ్ వెల్ఫేర్), రిక్రూట్మెంట్ సెల్కు పదోన్నతి కల్పించింది. ఎడ్యూకేషన్ సొసైటీలో ఏజీఎం పర్సనల్‌గా విధులు నిర్వహిస్తున్న నికోలస్‌ను జనరల్ మేనేజరు (ఎడ్యూకేషన్ సొసైటీకి) పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎడ్యూకేషన్ సొసైటీలో జనరల్ మేనేజరుగా పని చేస్తున్న నీలం వెంకటేశ్వరరావు డైరెక్టర్ ఆపరేషన్స్ కు బదిలీ చేశారు. డిప్యూటి జనరల్ మేనేజర్లుగా జే. వెంకట రమణ, మిరియాల శ్రీహరికి పదోన్నతులు కల్పించారు. పర్సనల్, ఫైనాన్స్ తదితర విభాగాల్లో పలువురు అదికారులు పదోన్నతులు కల్పించారు.



## కొత్తగూడెం మున్సిపాలిటీలో విలీనమైన ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలి





**–చిట్టిరామవరం తండాకు చెందిన గిరిజనులు**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీలో విలీనమైన ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలని 11వ వార్డు చిట్టిరామవరం తండాకు చెందిన గిరిజనులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి లకు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం గిరిజన నాయకులు రాంబాబు, రాజ్ కుమార్, పూర్ణచందర్, శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో మునిసిపల్ చట్టాలను అమలు చేయడం సరికాదన్నారు. పిసా చట్టం ప్రకారం పంచాయతీరాజ్ చట్టాలను అమలుపరచి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మొత్తం చిట్టిరామవరం తండాలో 330 గిరిజన కుటుంబాలు నివసిస్తుంటే అందులో 290 కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉంటూ 100% గిరిజన జనాభా కలిగి, 290 రేషన్ కార్డులు కలిగిన పేద కుటుంబాలకు వందరోజుల పని పథకం అమలు చేయాలన్నారు. రామవరం ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారని అన్నారు. వచ్చే మున్సిపల్ సమావేశాలను అడ్డుకుంటామని, మునిసిపల్ ఎన్నికలను 11వ వార్డు నుండి బహిష్కరిస్తామని వారు ప్రకటించారు. ఇప్పటికే గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నికల బహిష్కరణకు సంబంధించిన తీర్మానం చేసుకున్నామని స్పష్టం చేశారు.

## క్రికెట్ క్రీడాకారుడు కిరణ్ కు నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు క్రికెట్ క్రీడాకారుడు కొత్త కిరణ్ స్థానిక ఫారెస్ట్ గ్రౌండ్లో క్రికెట్ ఆడుతుండగానే గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. వార్త తెలిసిన వెంటనే సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష ఇల్లందుకు చేరుకొని కిరణ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. సిపిఐ పార్టీ జెండాను కిరణ్ భౌతిక కాయంపై కప్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సాబీర్ పాష మాట్లాడుతూ కిరణ్ తండ్రి కొత్త రాజయ్య గత ఎన్నో ఏళ్లుగా సిపిఐ పార్టీలో ఉంటూ తన వంతు కర్తవ్యంగా ప్రజాసేవ చేస్తున్నారని, అంతేకాకుండా నెంబర్ 2బస్తీ 5వ వార్డ్ శాఖ కార్యదర్శి అయినందున ఆయన ఆలోచనలు అనుగుణంగా తండ్రి బాటలోనే కిరణ్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చురుకుగా పనిచేస్తున్నారని అన్నారు. అయితే కిరణ్ కు ఈమధ్య ఉద్యోగం రావడంతో హైదరాబాదు వెళ్లాడని, తన తండ్రి కి హార్ట్ సర్జన్ అయిందని, తల్లి ఆరోగ్యం బాగోలేదని ఇల్లందు వచ్చిన కిరణ్ ఫ్రెండ్స్ తో క్రికెట్ ఆడుతుండగా హార్ట్ స్ట్రోక్ వచ్చి చల్ల చెమటలుపట్టడంతో పక్కనే ఉన్న తన ఫ్రెండ్స్, క్రీడాకారులు వెంటనే టూ వీలర్ పై ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు. అయితే డాక్టర్లు వైద్యం చేస్తుండగానే కిరణ్ తుది శ్వాస విడిచారని ఆయన పేర్కొన్నారు. సాబీర్ భాషతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుతా ఐలయ్య, బొల్లి కొమరయ్య, మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, జే.మోజెష్, భైరవైన సదానందం, వద్ల శ్రీనివాస్, ఎస్ కే మన్నాన్, బంటు యాదగిరి, అలుగు సరిత, వెంకటస్వామి, వల్లాలరాజమౌళి పాల్గొని కిరణ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

**– మార్చిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ**

**– ఎస్సీ, ఎస్టీ, బీసిల మాదిరి మైనారిటీలకు కళాశాలలు ఏర్పాటు చేయాలి**

**–మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**





కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థుల కొరకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలోప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 204 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో సుమారు 8000 మంది విద్యార్థులకు పైగా ప్రతి ఏటా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి బయటికి వెళ్తున్నారని, మైనారిటీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు లేనందున అనేక మంది విద్యార్థులు గత 4 ఏండ్లుగా ఇంటర్ తర్వాత చదువులకు స్వస్తి పలుకుతున్నారన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బీసీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి మైనారిటీ డిగ్రీ కళాశాలలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూతనంగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉమ్మడి జిల్లాకు ఒక్కటైన మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చెయ్యాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మార్చి నెలలో లేఖ రాయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసినట్లైతే డ్రాప్ అవుట్స్ లను తగ్గించి, మైనారిటీ విద్యార్థులకు బంగారు భవిష్యత్ ను అందించినవారవుతారన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మల్కారం గ్రామంలో సోమవారం జరిగిన బత్తుల మురళి మాతృమూర్తి సీతారావమ్మ దశదిన కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతారామ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా తో పాటు పామాయిల్ రైతు సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్దలు తాంద్ర మహేశ్వరరావు, బీఆర్యస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, మాజీ సర్పంచ్ తోట రాజు, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, రావుల వీరయ్య, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలల్లో తనిఖీలు





**– మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల కేంద్రంలోని ఉన్న ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న ఎరువుల స్టాకులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ క్రమంలోనే దుకాణాలలో ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లు తప్పకుండా ఇవ్వాలని లేనిపక్షంలో రైతులు ఫిర్యాదు చేస్తే ఎరువుల దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దిశలోనే కాలం చెల్లిన ఎరువులను విక్రయించినట్లు ఫిర్యాదులు అందితే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**–పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి ఐదు డయాలసిస్ యూనిట్లు మంజూరి**

**– సంబంధిత శాఖకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి ఫలించింది, నియోజకవర్గ పరిధిలోని రెండో ప్రధాన పట్టణమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ యూనిట్లు మంజూరి చేయాలని సంబంధిత శాఖ మంత్రికి, శాఖ రాష్ట్ర అధికారులపై వత్తిడి చేసిన ఫలితంగా ఐదు యూనిట్లతోకూడిన డయాలసిస్ కేంద్రాన్ని మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్స్ మాత్రమే అందుబాటులో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతుండటంతో, గుర్తించిన ఎమ్మెల్యే కూనంనేని గత మర్చి నెలలో లేఖ ద్వారా ప్రతుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం స్పందించి పాల్వంచ ఆస్పత్రికి ఐదు మిషన్లు మంజూరి చేసింది. త్వరలో వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ఒక్కో రోగికి ఒక్కసారి డయాలసిస్ నిర్వహిస్తే రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు ప్రైవేటు ఆస్పత్రిలో వెచ్చించాల్సిన పరిస్థితిని అధిగమించి ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులోకి రావడంతో నిరుపేదలైన డయాలసిస్ రోగులకు ఊరట లభించినట్లైది. తన విజ్ఞప్తి, లేఖలపై స్పందించి ఐదు మిషన్లు మంజూరు చేయడంపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి అధికారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి మరో ఐదు యూనిట్లు మంజూరి కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు, త్వరలో అదనపు యూనిట్లు మంజూరు అవుతాయని తెలిపారు. పేదవర్గాలకు వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు కూనంనేని తెలిపారు.

# మిషన్ భగీరథ నీరు అందుతుందా...!

### -ఇంటింటా సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందుతుందా అని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండలం లోని పలు గ్రామాలలో ఇంటింటా సర్వే ను చేపట్టారు. ఎంపీడీఓ యర్రయ్య సర్వే ను పరిశీలించారు. ఇంటింటా వెళ్లి మిషన్ భగీరథ నీరు సక్రమంగా వస్తుందా...పైపు లైన్ నీరు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే గుర్తించి నమోదు చేసుకోవాలని ఆయా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.కొత్తగా ఇళ్ల ను నిర్మించుకున్న ఇళ్ల ను సందర్శించి వారి వివరాలు సమాచారం తెలుసుకున్నారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ భగీరథ పనితీరు గురించి క్షేత్ర స్థాయిలో సర్వే చేపటినట్లు తెలిపారు.పది రోజుల పాటు ఇంటింటా తిరిగి సమస్యలను తెలుసుకుని నివేదిక ను అందించనున్నటు పేర్కొన్నారు.సర్వేలో కచ్చితంగా వారి ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ఆయా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# జోరుగా పత్తి విత్తనాల నాట్లు

### -తొలకరి వర్షాలు ప్రారంభమై పొలాలు పదును కావడంతో రైతులు పత్తి పంట సాగుకు శ్రీకారం చుట్టారు, -వర్షానికి పదునెక్కిన పొలాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తొలకరి వర్షాలు ప్రారంభమై పొలాలు పదును కావడంతో రైతులు పత్తి పంట సాగుకు శ్రీకారం చుట్టారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు తిరుమలాయపాలెం బీరోలు కాకరవాయి సుబ్లేడ్ పైన పల్లి ఎర్రగడ్డ కొక్కిరేణి గోపాలపురం తిమ్మక్కపేట , గ్రామాల్లో పత్తి గింజలు నాటుతున్న రైతులు. పత్తి పంట అధిక దిగుబడులు రావాలన్నా గులాబీ రంగు పురుగును తప్పించుకోవాలన్న ముందుగానే విత్తనాలు నాటుకుంటే వీటన్నిటిని తప్పించుకోవచ్చు . ఇప్పటికే దుక్కి దున్ని అచ్చుతోలి పెట్టుకోగా గత రెండు రోజుల నుంచి. ఫార్చ్యూన్ హైబ్రిడ్జ్ వారి,వింధ్య మరియు ఏషియన్ అగ్రిజేన్టిక్స్ వారి సంధ్య గోల్డ్, సింధు, హైబ్రిడ్ బీటీ-2 పత్తి విత్తనాలు కూలీలతో పెట్టిస్తున్నారు. ఈ విత్తనాలను పెట్టిన రైతులు గత సంవత్సరం అధిక దిగులు సాధించామని చెబుతున్నారు ఎందుకనగా ఈ విత్తనాలు మిగతా వెరైటీలు కంటే తొందరగా కాపు రావటం వలన గులాబీ రంగు పురుగును తప్పించు కోవచ్చు అని రైతులు తెలియజేస్తున్నారు గత సంవత్సరం ఈ విత్తనాలు వాడిని రైతులు ఎకరానికి వారు 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడులు సాధించామని చెప్తున్నారు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వచ్చే గులాబీ రంగు పురుగు తప్పించుకొని అధిక దిగులు సాధించాలంటే తొందరగా కాపుకు వచ్చే రకాలను ఎంచుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలని రైతులు కోరుచున్నాను గులాబీ రంగు పురుగు నివారణకు మందు లేకపోవడంతో కాయల్లో ఈ పురుగు చొరబడి పత్తి కాయకుండా చేస్తు దిగుబడి సగం తగ్గుతుంది కావున తొందరగా కాపు కొచ్చే రకాలైన వింధ్య సంధ్య గోల్డ్ సింధు సూపర్ వంటి మేలైన విత్తనాలను ఉంచుకోవడం వల్ల సెప్టెంబర్ నెలలో గులాబీ రంగు పురుగు వ్యాపించే లోపు చెట్టుకు 60 నుంచి 80 కాయలు కాసి రైతులలో నష్టపోకుండా కాపాడుతాయి . మొదట్లో పండిన పత్తికి రేటు అధికంగానే ఉంటుంది. కావున రైతు సోదరులందరూ తొందరగా కాపు కొచ్చే రకాలైన ఫార్చ్యూన్ హైబ్రిడ్ వారి వింధ్య మరియు ఏషియన్ అగ్రి జెనెటి వారి సంధ్య గోల్డ్ సింధు సూపర్ వంటి వంటి తొందరగా కాపు కొచ్చే రకాల ను ఎంచుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు అని రైతులు తెలియజేస్తున్నారు.ఈసారి వారివాతావరణ శాఖ వారు తెలియజేసిన సమాచారం ప్రకారం శాఖరుతుపవనాలు ముందే వస్తాయి కావున రైతు సోదరులందరూ సకాలంలో మేలైన రకాలైన విత్తనాలను ఎంచుకుంటే అధిక దిగుబడును సాధించవచ్చు.

---

# కుటుంబ పద్ధతిక్కును కోల్పోయి ఆపదలో ఉన్న పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆర్మీ రవి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుద్దవాగుతండా గ్రామపంచాయతీ పరిధి లోని ముజాహిత్ పురంలో పుల్లూరి గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్మీ రవి దహన సంస్కారాలకు తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే దశదినకర్మకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారుమృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతిని సంతాపాన్ని తెలిపారు. ఆర్మీ రవి మాట్లాడుతూ బిఆర్ఎస్కి మృతుడు పూల్లూరి గోపయ్య అంకిత భావంతో సేవలు అందించాడని, పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిదన్నారు. బిఆర్ఎస్కి గోపయ్య లేని లోటు తీరనిదన్నారు. ఒక్క గోపయ్య కుటుంబానికి కాదు ఆపదలో ఉన్న ఏ కుటుంబానికి అయినా నా వంతు సాయం చేస్తానని ఆర్మీ రవి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుమలా యపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బాణోత్ మోహన్.. వీరయ.. ప్రశాంత్,లక్ష్మయ్య, ప్రభాకర్,వినోద్ శ్రీను, పాల్గొన్నారు.

---

# నారాయణ మృతికి మాజీ ఎంపీ నివాళులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బాబాయ్ పుచ్చకాయల నారాయాణ ఇటీవల మృతి చెందారు. నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో సోమవారం జరిగిన దశ, దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.నారాయణ చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 10 :** పట్టణానికి చెందిన క్రిసెంట్ ఫార్మా అధినేత ఎస్కే జానీ మియా ద్వితీ య కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కల్లూరు వాసులు ఆదివారం రాత్రి హైదరాబాదు లోజరిగిన ఈ వేడుకల్లో ఫార్మా అధినేత జానీ మియా, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, స్థానిక ప్రముఖులు డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి, దోసపాటి భాస్కర్ రావు చారుగుండ్ల వెంకటేశ్వరరావు ఇమ్మడి పెద్ద భద్రరావు పాల్గొన్నారు.

# తోళ్ల బిక్షం అకాల మరణం

### -మృతుదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన

### -ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా,మండల,గ్రామ నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని సుర్ధపల్లి గ్రామంలో తోళ్ల భిక్షం అకస్మాత్తుగా గుండె పోటుకు గురై ఆదివారం తెల్లవారుజామున మరణి ంచడం జరిగింది. ఆయ నకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె.మరణ వార్త తేలుసుకున్న ఎమ్మార్పీ ఎస్, రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పగిడికత్తుల ఈదయ్య మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఆ గ్రామంలో మరణించిన తండ్రి నుండి ఈనాడు కుమా రులు కూడా ఉద్యమంలో భాగస్వాములయ్యారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మొదటినుంచి సహకరించిన కుటుంబమని అన్నారు.ఆ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా,మండల,గ్రామ నాయకులు,కుల పెద్దలు, రక్తసంబంధికులు, బంధువులు,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# 14, 15 తేదీలలో సిపిఐ శిక్షణా తరగతులు

**- హాజరు కానున్న కూనంనేని, యుగల్ రాయులు**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**ఖమ్మం సూర్య ప్రతినిధి:**



కార్యకర్తల్లో సైద్ధాంతిక రాజకీయ అవగాహన కలిగించేందుకు జూన్ 14, 15 తేదీలలో రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. స్థానిక గిరిప్రసాద్ భవన్లో 14 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు శిక్షణా తరగతులు ప్రారంభమ వుతాయని ఆయన తెలిపారు. నూతన లేబర్ కోడ్స్, కార్మిక వర్గం పై ప్రభావం అనే అంశాన్ని ఎండి యూసఫ్ బోధిస్తారని తెలిపారు. 11.30 గంటల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నాగపూర్ యూనివర్సిటీ ప్రో? యుగల్ రాయులు బోధిస్తారని ఆయన తెలిపారు. సాయంత్రం కులం, మతం వర్గ పోరాటాలు అనే అంశాన్ని ప్రొ? కాశీం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సోషల్ మీడియా అనే అంశాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బోధిస్తారన్నారు. 16వ తేదీ ఉదయం నూతన సవాళ్ళ పార్టీ నిర్మాణం అనే అంశాన్ని బాగం హేమంతరావు బోధిస్తారని ప్రసాద్ తెలిపారు. 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరగనున్నాయన్నారు. ఈ శిక్షణా తరగతులకు ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## దాతృత్వం చాటుకున్న లక్కినేని రమేష్

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 10 :**







పట్టణంలో మధిర రోడ్డులో గల ఏకలవ్య కాలనీకి చెందిన అజిత్ ఆయుష్ బేగం కుమా రుడు నాలుగు నెలల బాబు మృతి చెందారు. విషయం తెలు సుకున్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు లక్కినేని రమేష్ హుటా హుటీన బేగం నివాస గృహానికి వెళ్లి వారికి దహన సంస్కారాలు ఖర్చుల నిమిత్తము రూ,5,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేసి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఏకలవ్య కాలనీ వాసులు లక్కినేని రమేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే మరమ్మతులు చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా, డిఇకి వినతి**

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**



వైరా మండలం లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు మరియు సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కాలువలు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం, రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు మరియు పంట కాలువలు నీరు ప్రవహించే పరిస్థితి లేదని ప్రతి సంవత్సరం రైతులు తమ పంటను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది అన్నారు, వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిండిన తర్వాత కాలువలు మరమ్మతు చేసేదాన్ని కంటే వర్షాలు కురవక ముందు ప్రధాన కాలువలు లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలు తొలగించటము ఈజీ గా ఉంటుంది అని అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకం అమలు రద్దు కావడంతో పంట కాలువలు ఉపాధి హామీ పథకంలో భాగంగా బాగు చేసే అవకాశం లేకుండా పోయింది అని అవసరమైన మేరకు నిధులు కేటాయింపు చేసి సాగర్ ఆయకట్టు, వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే బాగు చేయాలి అని డిమాండ్ చేశారు, డిఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ పై అధికారులు తో మాట్లాడి కాలువలు సత్వరమే బాగు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు బెజవాడ వీరభద్రం, మాడపాటి మల్లికార్జున్, పల్లె బోయిన కృష్ణ,బాజ్జోజ్ రమణ, పారుపల్లి శ్రీనాథ్,సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, పాసంగులపాటి చలపతిరావు రైతులు పాల్గొన్నారు.

# భూకబ్జా దారులపై చర్యలు తీసుకోండి

**-ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు**

**-కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి**

**-విలేకరుల సమావేశం లో వెంకటాయ పాలెం బాధితులు**

**ఖమ్మం, జూన్ 10: సూర్య మేజర్ న్యూస్**



రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయ పాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 99 లో ఉన్న య1.15 కుంటల భూమిని ప్రభుత్వం దళితులకు ఇచ్చిందని, ఆ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామానికి చెందిన బాధితులు కాంపాటి రవి, తగరం కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 1958లో జహీర్ అహ్మద్ అనే ఖమ్మం జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 99 లో య 1. 15 కుంటల భూమిని కాంపాటి పెద్ద వీరయ్య, కాంపాటి మల్సూర్, తగరం నాగమ్మ, భర్త: వీరయ్య తో పాటు, మరో పది మంది దళిత కుటుంబాలకు ఉచితంగా భూమిని పంపిణీ చేశారని, దీనికి సంబంధించిన వివరాలు రెవెన్యూ రికార్డులలో అనగా పహణీలో 'సర్కార్ ఆబాదీ' లో అని పొందుపరిచి ఉన్నదని తెలిపారు. ధరణి పోర్టల్ లో కూడా దళితులకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలు అని చూపిస్తున్నాయని, అటువంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కుతుంబాక రాజ, కుతుంబాక రవీందర్, (లేటు) కుతుంబాక శ్రీహరి, (లేటు) కుతుంబాక మధుసూదన్ అనే వ్యక్తులు దౌర్జన్యంగా, డాక్యుమెంట్లు లేకుండా ఈ స్థలాన్ని ఆక్రమించి, ఇళ్ళు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళు నిర్మించ కూడదని వివి పాలెం గ్రామ కార్యదర్శి మూడు నోటీసులు ఇచ్చారని, పై విషయములన్నీ గ్రామ కార్యదర్శికి, ఎం.పీ.వోకి, తహసీల్దార్ కి, ఆర్డీఓ కి, డి.పి.ఓ కి, కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తగరం వెంకన్న, కాంపాటి పవన్, తగరం శ్రీకాంత్, తగరం సతీష్, తగరం నాగమ్మ, కాంపాటి వెంకటమ్మ, కాంపాటి ఉమ, తగరం భూలక్ష్మి, తగరం ఆదాం, తగరం ఉప్పమ్మ, తగరం ధనమ్మ పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ సూర్య జాతీయ దినపత్రికలో

ఖమ్మం జిల్లాలో

సత్తుపల్లి రూరల్, ఏన్కూరు, తల్లాడ, వేంసూరు, తల్లాడ, మధిర రూరల్

పనిచేయుటకు అనుభవం కలిగిన విలేకరులు కావలెను

వివరాలకు : జిల్లా బ్యూరో , సెల్ : 91820 39525


# బిర్యానీ బీర్ తాగినవా ఏంది..?

# ఐదు గంటలు నీటిలోనే మనిషి.. కానీ బతికాడు!

**సూర్య మేజర్ న్యూస్**

హన్మకొండలో ఓ విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తాజాగా వైరల్గా మారింది. హనుమకొండ పట్టణంలోని రెండవ డివిజన్ రెడ్డి పురం కోవెలకుంటలో ఓ వ్యక్తి ఇవాళ ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు నీటిలోనే ఉండగా అది గమనించిన స్థానికులు కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది, పోలీసులు ఆ వ్యక్తి మృతి చెంది ఉంటాడని.. బయటికి తీసే క్రమంలో అతను బతికి ఉండటం గమనార్హం. వెంటనే అతడిని పోలీసులు ప్రశ్నించగా.. అతడు నెల్లూరు జిల్లా కావలికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పది రోజుల నుంచి గ్రానైట్ క్వారీలో 12 గంటలు సేపు ఎండకి పని చేసి తట్టుకోలేక నీటిలో సేద తీరడానికి వచ్చానని పోలీసులకు తెలిపాడు. దీంతో అతని మాటలు విని స్థానికులు పోలీసులు షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. ఈ వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.